RNI NO .TGTEL/25/A4366

అంతులేని శ్రమ దోపిడీకి గురవుతున్న తెలంగాణ కార్మిక వర్గం

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో పని చేయుటకు నియోజకవర్గాలవారీగా విలేకరులు కావలెను వాట్సాప్ నెం:


9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక :17 సోమవారం 22 డిసెంబర్ 2025 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## మేడారం మహాజాతర 2026 పోస్టర్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



## హనుమంతుడి కంటే గొప్ప దౌత్యవేత్త ఉండరు : జై శంకర్



## అనంతపురం ఎస్కే వర్సిటీ హాస్టల్లో విద్యార్థిని మృతి



## ప్రపంచ రికార్డుపై కన్నేసిన భారత్

డిసెంబర్ 24న ఇస్రో భారీ 'బాహుబలి' ప్రయోగం



## గాంధీ లేకుంటే మీ వికసిత్ భారత్ ఎక్కడిది..

కేంద్రం తీరుపై వీహెచ్ ఆగ్రహం



## 10వ పరిక్షల షెడ్యూల్ లో మార్పు!



## రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్రైస్తవ సమాజాన్ని అవమానించడమే: రామచందర్ రావు



# ముఖ్యమంత్రి ముఖ్యమైన శాఖను గాలికి వదిలేశారు

## తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ముఖ్యమంత్రి ఎంతో ముఖ్యమైన శాఖ వైద్య శాఖను గాలికి వదిలేసారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలంలోని అలంపూర్ చౌరస్తాలో వంద పడకల ఆసుపత్రికి ఆదివారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. వంద పడకల ఆసుపత్రిలోని జనరల్ వార్డులు క్యాజువాలిటీ వార్డులను జాగృతి అధ్యక్షురాలు కవిత పరిశీలించారు. అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ.. అలంపూర్ నియోజకవర్గంకు ఆయు పట్టు అయినా వంద పడకల ఆసుపత్రి నిర్మాణము నాసిరకంగా నిర్మించడం జరిగిందన్నారు. ఆస్పత్రి నిర్మించి మూడేళ్లు గడిచినా వైద్య సేవలు ప్రజలకు అందించడంలో నాయకులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని అన్నారు. ప్రజల తిరుగుబాటును



గమనించిన నాయకులు తూతూ మంత్రంగా వైద్య సేవలు అందిస్తూ 100 పడకల హాస్పిటల్‌ను ప్రారంభించారు.

ఇక్కడ వైద్యసేవల కోసం వచ్చే రోగులకు టెస్టులు గద్వాల జిల్లా కేంద్రానికి పంపించి అక్కడి నుండి రెండో రోజు రిపోర్టులు తెప్పించుకోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆసుపత్రిలో కల్పించవలసిన వైద్య సేవలు వైద్య పరికరాలు ఇప్పటివరకు సమకూర్చడంలో నాయకులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఆరోపించారు

## మాకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవు

## గన్ మెన్ కృష్ణ చైతన్య తండ్రి



హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్ మెన్ కృష్ణ చైతన్య ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంగతి తెలిసిందే. హయత్‌నగర్‌లోని తన ఇంట్లో కృష్ణ చైతన్య గన్‌తో కాల్చుకుని ఆత్మహత్య యత్నం చేశారు. ప్రస్తుతం కామినేని ఆస్పత్రిలో చైతన్యకు చికిత్స జరుగుతుండగా పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. కాగా తాజాగా కృష్ణ చైతన్య తండ్రి మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆర్థిక సమస్యలు, బెట్టింగ్ వల్లే కృష్ణ చైతన్య ఆత్మహత్య యత్నం చేశాడు అనే వార్తలను ఖండించారు.

ఉదయం 6గంటలకు గన్ పేలిన శబ్ధం వచ్చిందన్నారు. తమ కోడలు సమాచారం ఇచ్చిన వెంటనే కృష్ణ చైతన్యను ఆస్పత్రికి తరలించామన్నారు. తమకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని తమ కుటుంబం ఆర్థికంగా స్ట్రాంగ్‌గా ఉందని అన్నారు.

# జనవరిలోనే మున్సిపల్ ఎన్నికలు...?!


- పంచాయతీ విజయాలతో మున్సిపల్‌పై కాంగ్రెస్ ఫోకస్
- జనవరిలోనే మున్సిపల్ ఎన్నికలపై కసరత్తు
- పట్టణాల్లోనూ పట్టు చూపించాలన్న అధికార పార్టీ యోచన
- బీసీ రిజర్వేషన్‌పై పార్టీ స్థాయిలో కీలక నిర్ణయం?
- 42% బీసీ రిజర్వేషన్‌కు చట్టపరమైన అడ్డంకులు
- కోర్టుల తీర్పులతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం
- పార్టీ గుర్తుపై జరిగే ఎన్నికలే కీలకం
- ముందు మున్సిపల్.. తర్వాతే పరిషత్ ఎన్నికలు?

పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ సర్పంచులను దక్కించుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ ఇదే జోష్‌లో మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని యోచిస్తుంది. గ్రామీణ ప్రాంతాలే కాదు.. పట్టణ ప్రాంతాల్లోనూ పార్టీకి, ప్రభుత్వానికి పట్టు ఉందని చాటేందుకు ఇదే మంచి అవకాశమని భావిస్తోంది. అన్నీ కుదిరితే.. జనవరిలోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

మిగతా 2 లో



## బాలికకు వేధింపులు.. ఇద్దరి అరెస్ట్




తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికను ప్రేమ పేరుతో వేధించారు ఇద్దరు యువకులు. వారిలో హద్దులు దాటి బెదిరింపులకు కూడా దిగాడు. యాసిడ్ పోస్తానంటూ బాలికను భయభ్రాంతులకు గురి చేశాడు. ఇదంతా భరించలేని ఆయన బాలిక తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అంతరిక్ష చరిత్రలో సరికొత్త రికార్డు వీల్ చైర్‌లోనే నింగిలోకి వెళ్లివచ్చిన తొలి మహిళ



అంతరిక్ష పరిశోధన రంగంలో శనివారం ఒక చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. జర్మనీకి చెందిన ఏరోస్పేస్ ఇంజనీర్ మిచెల్లా బెన్ తావూస్ వీల్ ఛైర్‌ను ఉపయోగిస్తూ అంతరిక్షంలోకి వెళ్లిన తొలి వ్యక్తిగా ప్రపంచ రికార్డు సృష్టించారు. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్‌కు చెందిన 'బ్లూ ఆరిజిన్' సంస్థ చేపట్టిన 'NS-37' మిషన్‌లో భాగంగా ఆమె ఈ అసాధారణ విజయాన్ని సాధించారు. టెక్సాస్‌లోని లాంచ్ సైట్ వన్ నుండి 'న్యూ షెపర్డ్' వ్యోమనౌక ద్వారా మరో ఐదుగురు సభ్యులతో కలిసి ఆమె అంతరిక్షంలోకి ప్రయాణించారు.

## తూర్కవడగంలో ఘోర అగ్ని ప్రమాదం.. 3 వేల క్వింటాళ్ల పత్తి దగ్ధం



కంగ్టి మండల పరిధిలోని తూర్కవడగం గ్రామంలో ఉన్న శ్రీ సమర్థ్ కోటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పత్తి కొనుగోలు, జిన్నింగ్, ప్రెస్సింగ్ కేంద్రం)లో ఆదివారం తెల్లవారుజామున ఉదయం సుమారు 4.20 గంటల సమయంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఫ్యాక్టరీ ప్రాంగణంలో మినీ ట్రాక్టర్ ద్వారా పత్తి తరలిస్తున్న సమయంలో ట్రాక్టర్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ట్రాక్టర్‌లో ఉన్న పత్తికి మంటలు అంటుకోవడంతో క్షణాల్లోనే మంటలు చుట్టుపక్కల ఉన్న పత్తి నిల్వలకు వ్యాపించి భారీ అగ్ని ప్రమాదంగా మారినట్లు అధికారులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది మూడు ఫైర్ ఇంజిన్లతో ఘటన స్థలానికి చేరుకుని 4 గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. మంటలు జిన్నింగ్ యూనిట్ మొత్తం వ్యాపించకుండా సకాలంలో చర్యలు చేపట్టడంతో మరింత పెద్ద ప్రమాదం తప్పినట్లు తెలిపారు.

## సైబర్ నేరగాళ్లు నయా స్కెచ్ వేశారు

### అప్రమత్తంగా ఉండండి: హైదరాబాద్ సీపీ సజ్జనార్



మీ వాట్సాప్ లోని రహస్యాలను దోచేసేందుకు సైబర్ నేరగాళ్లు సరికొత్త ఎత్తుగడ వేస్తున్నారు. దీని కోసం మీ వాట్సాప్‌ను వారి గుప్పిట్లోకి తెచ్చుకునేందుకు వైరస్‌తో కూడిన ఘోస్ట్ పేయిరింగ్ లింక్‌ను రూపొందించారు. ఈ ఘోస్ట్ పెయిరింగ్‌ను లింక్‌ల ద్వారా పంపించి ఇక మీ వాట్సాప్‌ను వారి ఆధీనంలోకి తీసుకుని అందులో ఉండే చాటింగ్‌లు, వీడియోలు, ఫొటోలు ఇంకా అనేక మీ వ్యక్తిగత రహస్యాలను వారు తెలుసుకుంటారు. ఇక ఆ తర్వాత మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేయడంతో పాటు మీ వాట్సాప్‌లో ఉన్న కాంటాక్ట్స్ అందిరికి మీరు పంపినట్లుగా మెసేజ్‌లు, వీడియో కాల్స్‌లు చేసి ఇబ్బంది పెట్టడంతో పాటు డబ్బులు వసూలు చేస్తారు. కాబట్టి వాట్సాప్ దయ్యం లింక్‌లను అస్సలు క్లిక్ చేయొద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిస్తున్నారు.

పోలీసుల అలర్ట్....

హాయ్...ఐ జస్ట్ ఫౌండ్ యువర్ ఫొటో లింక్ రూపంలో మీ వాట్సాప్‌కు వచ్చిందా..అయితే ఇది కచ్చితంగా సైబర్ నేరాలకు పాల్పడే హ్యాకర్స్ అని నిర్ధారించుకోండి. ఇలాంటి లింక్ మీకు తెలిసిన వారి నుంచైనా, తెలియని వారి నుంచైనా వచ్చినా ఇది కచ్చితంగా సైబర్ మోసగాళ్ల పనేనని గుర్తించుకోండి.

# సైబర్ నేరగాళ్లు నయా స్కెచ్ వేశారు..

## అప్రమత్తంగా ఉండండి: హైదరాబాద్ సీపీ సజ్జనార్

మొదటి పేజీ తరువాయి

ఘోస్ట్ పెయిరింగ్..

ఇలా వచ్చిన లింక్‌లను క్లిక్ చేయగానే ఆ లింక్ ఓ ఫేక్ వాట్సాప్ వెబ్ పేజీలోకి తీసుకువెళ్తుంది. అక్కడ మిమ్మల్ని కన్ఫ్యూజ్ చేసి మీ వాట్సాప్ హ్యాకర్ డివైజ్‌కు కలిసిపోయేలా చేస్తుంది. ఇలా హ్యాకర్ డివైజ్‌తో కలిసి పోయేటప్పుడు మీకు ఎలాంటి ఓటీపీలు, ఇతర మెసేజ్‌లు రాకుండా చేస్తారు.

ఒకసారి మీ వాట్సాప్ ఘోస్ట్ పెయిరింగ్‌కు గురైతే...

హ్యాకర్ మీ వాట్సాప్‌లోని ప్రైవేటు చాటింగ్ నేరుగా చదువగలుగుతాడు. మీ ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్‌లను మీ ప్రమేయం లేకుండా వాడుకోగలుగుతాడు. మీ అనుమతి లేకుండానే మీ వాట్సాప్ అకౌంట్ మూసివేస్తాడు. మీరు పంపినట్లుగా నమ్మించే విధంగా మీ అవసరం లేకుండానే హ్యాకర్ ఘోస్ట్ పెయిరింగ్ ద్వారా మీ కాంటాక్ట్స్ అందరికీ మెసేజ్‌లు పంపించి బోల్తా కొట్టిస్తాడు.

మీ వాట్సాప్ సేఫ్ గా ఉండాలంటే...అనుమానిత లింక్‌లను క్లిక్ చేయొద్దు, గుర్తు తెలియని వారి నుంచి వచ్చే లింక్‌లను కూడా టచ్ చేయొద్దు. వెంటనే డిలీట్ చేయాలి,వాట్సాప్ సెట్టింగ్స్‌లోకి వెళ్ళి లింక్డ్ డివైజస్ ఆప్షన్‌లో తనిఖీ చేసుకోవాలి. దాంట్లో మీ వాట్సాప్ ఏ డివైజ్డ్‌కు లింక్ ఉందో తెలిసిపోతుంది, రెండు అంచెల సెక్యూరిటీ వెరిఫికేషన్‌ను ఏర్పాటు చేసుకోవాలి, ఒక నిర్లక్ష్యం క్లిక్ మిమ్మల్ని పరేషాన్ చేయగలదు%ా% కాబట్టి అనుమానిత లింక్ ల జోలికి వెళ్ళకండి.. మీరు మరో పది మందికి చెప్పండంటూ పోలీసులు కోరుతున్నారు.

# మాకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవు

## గన్ మెన్ కృష్ణ చైతన్య తండ్రి

మొదటి పేజీ తరువాయి

బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లాంటి అలవాట్లు కూడా తమ కుమారుడికి లేవని చెప్పారు. మళ్లీ డ్యూటీకి వెళ్లేందుకే సర్వీస్ రివాల్వర్ ఇంటికి తీసుకుని వచ్చి ఉంటాడని అనుకున్నట్టు తెలిపారు. ప్రస్తుతం సర్జరీ జరుగుతోందని, అసలేం జరిగిందో పోలీసుల దర్యాప్తులో తెలుస్తుందన్నారు.

ఇదిలా ఉంటే ఆర్థిక సమస్యల వల్లే గన్‌మెన్ కృష్ణ చైతన్య ఆత్మహత్యాయత్నం చేశారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈ విషయాన్ని సంచలనం చేయవద్దని కోరారు. ఎల్బీ నగర్ కామినేని ఆసుపత్రిలో కానిస్టేబుల్ చైతన్యను కలిసినట్టు చెప్పారు. అతని పరిస్థితి విషమంగా ఉందని, బ్రతికే అవకాశం చాలా తక్కువగా ఉందన్నారు. దాదాపు 2 సంవత్సరాల క్రితం బెట్టింగ్ యాప్‌లు/గేమింగ్ యాప్‌లలో పాల్గొనడం వల్ల అతను ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడని అన్నారు. దాదాపు 3 నెలల క్రితం కుటుంబ సమస్యలతో గొడవల వల్ల కృష్ణ చైతన్య ఇంటి నుండి వెళ్లిపోయాడన్నారు. అప్పటి నుండి కృష్ణ చైతన్య నాడీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడని తెలిపారు.

# మేడారం మహాజాతర 2026 పోస్టర్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిన మేడారం మహాజాతరకు సంబంధించిన పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఇవాళ ఉదయం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. 2026 జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ మహాజాతరను అత్యంత వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే మేడారం మాస్టర్ ప్లాన్?తో సమ్మక్క, సారలమ్మ గద్దెల పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రాతి కట్టడాలతో ఆదివాసీ గిరిజన సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా గద్దెలు రూపుదిద్దుకుంటున్నాయి. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం జాతరను ఎలాంటి లోటు పాట్లు లేకుండా నిర్వహించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# జనవరిలోనే మున్సిపల్ ఎన్నికలు...?!

మొదటి పేజీ తరువాయి

పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్..

అయితే పార్టీ పరంగా మున్సిపల్ ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై కసరత్తు చేస్తోంది. వాస్తవనికి పంచాయతీ ఎన్నికల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నించింది. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో 9 జారీ చేసింది. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదని, పాత రిజర్వేషన్ ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసిన కోర్టులు.. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను నిలిపేశాయి. మరోవైపు.. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా ఆ నిధులు రాబట్టుకోవాలని నిర్ణయించిన ప్రభుత్వం.. పాత రిజర్వేషన్ ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా మరో జీవో విడుదల చేసింది. మునిసిపల్, పరిషత్ ఎన్నికలు పార్టీ గుర్తుపై నిర్వహించే ఎన్నికలు కావడంతో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ఉంది. కాగా వచ్చే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఒక నిర్ణయానికి వచ్చే ఆస్కారం ఉన్నట్లు తెలిసింది.

ముందుగా మున్సిపల్ ఆ తర్వాతే పరిషత్ ఎన్నికలు...

ముందుగా మున్సిపల్ ఎన్నికలు, ఆ తర్వాత పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో పరిషత్ ఎన్నికలు ముందుగా నిర్వహించి ఆ తర్వాతే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనలో ఉన్న ప్రభుత్వం.. రిజర్వేషన్ల అంశం విషయంలో వాయిదా పడిన విషయం విధితమే. కాగా పార్టీ గుర్తు లేని పంచాయతీ ఎన్నికలను ముందుగా నిర్వహించి వచ్చిన రిజల్ట్స్ ఆధారంగా పరిషత్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. అయితే పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకే చెందిన అధిక సంఖ్యలో పార్టీ మద్దతుదారులు గెలుపొందడంతో ఇదే జోష్ లో పట్టణాల్లోని మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని యోచిస్తున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికలు ముగియగానే పరిషత్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

# బాలికకు వేధింపులు.. ఇద్దరి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

రంగంలోకి దిగిన పోలీసులు వారిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ ఘటన పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం సత్తెనపల్లికి చెందిన ఓ బాలిక స్థానిక పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లొస్తూ ఉంది. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకుల కన్ను ఆమెపై పడింది. ఇక అది మొదలు ప్రేమ పేరుతో బాలికను వేధించడం ప్రారంభించారు. పాఠశాలకు వెళ్లొచ్చే క్రమంలో విద్యార్థిని వేధింపులకు గురి చేసేవారు. నిత్యం వారి వేధింపులు ఎక్కువ కావడంతో బాలిక ఇబ్బందులకు గురయ్యేది. తనలో తాను వేదనను అనుభవించేది. ఈ క్రమంలో ఇద్దరు యువకుల్లోని ఓ యువకుడు బాలికను బెదిరించాడు. ప్రేమించకపోతే యాసిడ్ పోసి చంపేస్తానంటూ హెచ్చరించాడు. దీంతో ఆ బాలిక భయభ్రాంతులకు గురైంది. విషయాన్ని తన తల్లిదండ్రులకు తెలియజేసింది. విషయం తెలుసుకున్న వారు ఆందోళనకు గురయ్యారు. స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వారిపై పోక్సో చట్టం కింద కేసును నమోదు చేశారు. నిందితులైన కోటేశ్వర రావు (20), కోటయ్య (21)లను అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరు పరిచారు. దీంతో కోర్టు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించింది.

# అంతరిక్ష చరిత్రలో సరికొత్త రికార్డు

## వీల్ చైర్‌లోనే నింగిలోకి వెళ్లివచ్చిన తొలి మహిళ

మొదటి పేజీ తరువాయి

కేవలం 10 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయాణంలో భూమికి సుమారు 105 కిలోమీటర్ల ఎత్తులో (కర్మాన్ రేఖకు అవతల) ఆమె భారరహిత స్థితిని అనుభవించారు.

33ఏళ్ల మిచెల్లా 2018లో జరిగిన ఒక మౌంటైన్ బైకింగ్ ప్రమాదంలో వెన్నుపాము గాయం కారణంగా నడవలేకపోయారు. అయినప్పటికీ అంతరిక్షంపై ఉన్న మక్కువతో ఆమె పట్టుదలతో ఈ స్థాయికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఇది నా జీవితంలో మర్చిపోలేని అద్భుతమైన అనుభవం, కల నిజమైన క్షణం" అని ఉద్వేగానికి లోనయ్యారు. శారీరక వైకల్యం అనేది కలలను చేరుకోవడానికి అడ్డంకి కాదని నిరూపించిన మిచెల్లా కృషిపై ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆమెతో పాటు ఈ యాత్రలో మాజీ స్పేస్‌ఎక్స్ ఎగ్జిక్యూటివ్ హన్స్ కోనిగ్స్‌మాన్ కూడా పాల్గొనడం విశేషం. ఈ విజయం భవిష్యత్తులో దివ్యాంగులు కూడా అంతరిక్ష యాత్రలు చేసేందుకు బాటలు వేసింది.

# హనుమంతుడి కంటే గొప్ప దౌత్యవేత్త ఉండరు : జై శంకర్

భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, పాలన, రాజకీయాలపై విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేసారు. పుణెలో జరిగిన బుక్ ఫెస్టివల్ లో జై శంకర్ మాట్లాడుతూ.. తన దృష్టిలో శ్రీకృష్ణుడు, హనుమంతుడు ప్రపంచంలోనే గొప్ప దౌత్యవేత్తలని పేర్కొన్నారు. భారత్‌కు వ్యూహాత్మక రాజకీయాలు, రాజనీతి తెలియవని విదేశీ రచయితలు రాసిన వ్యాఖ్యలను పదే పదే చదివి విసిగిపోయానని, అందుకే భారత సంప్రదాయాల్లోని రాజనీతిని ప్రపంచానికి తెలియజేయాలనుకుంటున్నానని చెప్పారు.

రామాయణంలో లంకకు వెళ్లిన హనుమంతుడు సీతకు ధైర్యం నింపి రావణుడిలో భయాన్ని కలిగించిన విధానం గొప్ప దౌత్యానికి ఉదాహరణ అని అన్నారు. అలాగే మహాభారతంలో శ్రీకృష్ణుడు పాండవులుద-కౌరవుల మధ్య సంధి ప్రయత్నించి, ధర్మం వైపు నిలబడ్డాడని గుర్తు చేశారు. ఇలాంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకొని మోడీ నాయకత్వంలో తాను ముందుకు సాగుతున్నానని జైశంకర్ తెలిపారు.

# అనంతపురం ఎస్కే వర్సిటీ హాస్టల్లో విద్యార్థిని మృతి

అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణదేవరాయ వర్సిటీలో హృదయవిదారక ఘటన చోటు చేసుకుంది. అనారోగ్య సమస్యతో ఓ విద్యార్థిని మృతి చెందింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం నంద్యాల జిల్లా నందికొట్కూరుకు చెందిన మాధుర్య శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో చదువుతోంది. యూనిర్సిటీకి సంబంధించిన హాస్టల్లో బస చేస్తోంది. విద్యార్థిని గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో శనివారం ఫిట్స్ కు గురైంది. తోటి విద్యార్థులు హాస్టల్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఆమెను చికిత్స నిమిత్తం హాస్పిటలుకు తరలించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఫిట్స్ కారణంగా బాధిత విద్యార్థిని మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే మాధుర్య ఆకస్మిక మరణంతో వారి ఇంట విషాదం నెలకొంది. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇందుకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రపంచ రికార్డుపై కన్నేసిన భారత్

## డిసెంబర్ 24న ఇస్రో భారీ 'బాహుబలి' ప్రయోగం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో అద్భుత ఘట్టానికి శ్రీకారం చుట్టబోతోంది. ఈ నెల 24న ఉదయం 8:54 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి తన అత్యంత శక్తిమంతమైన LVM3-M6 (బాహుబలి) రాకెట్‌ను ప్రయోగించనుంది. అమెరికాకు చెందిన 'ఏఎస్టి స్పేస్‌మొబైల్' రూపొందించిన 6,500 కిలోల బరువైన 'బ్లూబర్డ్-6' కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ఇది కక్ష్యలోకి చేర్చనుంది. ఇది ఇస్రో చరిత్రలోనే అత్యంత భారీ వాణిజ్య ఉపగ్రహ ప్రయోగం కావడం విశేషం. ఇప్పటికే శాటిలైట్ అనుసంధాన ప్రక్రియ పూర్తయి, రాకెట్‌ను రెండో ప్రయోగ వేదికపైకి తరలించారు.

ఈ ప్రయోగం అంతరిక్ష రంగంలో సరికొత్త విప్లవానికి దారి తీయనుంది. 'బ్లూబర్డ్' ఉపగ్రహం ద్వారా ప్రపంచవ్యాప్తంగా సామాన్య స్మార్ట్‌ఫోన్లకు నేరుగా హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందనున్నాయి. దీనివల్ల సెల్ టవర్లు లేని మారుమూల ప్రాంతాల్లో కూడా నిరంతర ఇంటర్నెట్, కాల్ కనెక్టివిటీ లభిస్తుంది. ఇస్రో వాణిజ్య విభాగమైన 'న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్' ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రయోగం, అంతర్జాతీయ అంతరిక్ష విపణిలో భారత్ స్థానాన్ని మరింత పటిష్టం చేయనుంది. ఆసక్తి ఉన్నవారు షార్‌లోని 'లాంచ్ వ్యూ గ్యాలరీ' నుండి ఈ దృశ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఇస్రో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని కూడా కల్పించింది.

# గాంధీ లేకుంటే మీ వికసిత్ భారత్ ఎక్కడిది..

## కేంద్రం తీరుపై వీహెచ్ ఆగ్రహం

జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీ రామ్ జీ) బిల్లు తీసుకురావడంపై కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పేదరికం, ఆత్మహత్యలను తగ్గించడంలో సహాయపడిన పథకాన్ని కేంద్రం బలహీన పరుస్తోందని దుయ్యబట్టారు. ఆదివారం ఓ న్యూస్ ఏజెన్సీతో మాట్లాడిన ఆయన.. నరేగా స్థానంలో వీబీ-జీ రామ్ జీ పథకం ప్రవేశపెట్టడం ద్వారా కేంద్రం పేదలకు అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని నీరుగార్చిందని మహాత్మా గాంధీ పేరును తొలగించి ఆర్థిక భారాన్ని రాష్ట్రాలపై మోపుతోందని ఆరోపించారు.

దేశంలో ప్రజల ఆకలి చావులు చూసి సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నరేగా పథకాన్ని ప్రవేశపెడితే 20 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం రాముడి పేరుతో ఈ పథకంలో మార్పులు చేస్తోందని మండిపడ్డారు. మహాత్మగాంధీ పేరును తొలగించి విక్షిత్ భారత్?ను చేర్చారు. మహాత్మాగాంధీ స్వాతంత్ర్యం తేకపోతే వికసిత్ భారత్ సాధ్యమయ్యేదా? అని ప్రశ్నించారు. ఈ స్కీమ్ లో మార్పులు పేదలకు ప్రయోజనం చేకూర్చే బదులు వారికి అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్రైస్తవ సమాజాన్ని అవమానించడమే: రామచందర్ రావు

సోనియా గాంధీ వల్లనే తెలంగాణ ప్రజలు క్రిస్మస్ పండుగ జరుపుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్రైస్తవ సమాజాన్ని అవమానించడే అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదన్నారు. భారతదేశం చాలా ఉదారవాద దేశం అని చెప్పారు. దేశంలో ఎంతో మంది శరణార్థులు ఉన్నారని అన్నారు. భారత్ సెక్యులర్ కంట్రీ అని స్పష్టం చేశారు. కొన్ని వందల ఏళ్లుగా ఇక్కడ అన్ని మతాలవారు నివసిస్తున్నారని చెప్పారు.

కాబట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టే మైనార్టీలు క్షేమంగా ఉన్నారని రేవంత్ రెడ్డి స్పీచ్ ఇవ్వడం సరికాదన్నారు. మతవిద్వేశాలు రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేస్తే శిక్షించేలా బిల్లును తీసుకువస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డే స్వయంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తాడని చెప్పారు. జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్ అంటూ ప్రసంగం చేశారన్నారు. ఓట్ల కోసం ముస్లింలను రేవంత్ రెచ్చగొట్టాడని విమర్శించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టే ప్రసంగాలు మానుకోవాలని హితవుపలికారు. కాంగ్రెస్ నాయకులు దేశాన్ని కూడా ద్వేషించడం మానుకోవాలన్నారు.

# 10వ పరిక్షల షెడ్యూల్ లో మార్పు!

తెలంగాణలో 10 పరీక్షల షెడ్యూల్ లో మార్పులు జరిగే అవకాశం కనిపిస్తోంది. పరీక్షల మధ్య గ్యాప్ ఎక్కువగా ఉందని, దానిని తగ్గించాలని ఇటీవల డిమాండ్స్ వెల్లువెత్తున్నాయి. తాజాగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సైతం పరీక్షల మధ్య వ్యవధి తగ్గించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. పరీక్షలు నెల రోజులు నిర్వహిస్తే.. వారిపై ఒత్తిడి పడుతుందని అన్నారు. కాగా దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి... తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్టు తెలుస్తోంది. అయితే ఇటీవల విడుదలైన 10 పరీక్షలు మార్చ్ 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్నట్టు విద్యాశాఖ ప్రకటించింది. సిబిఎస్ఈ తరహాలో ఒక్కో పరీక్షకు ఎక్కువ సమయం ఇవ్వడం వల్ల వారు బాగా చదువుకునేలా ఉపయోగపడుతుందని అధికారులు అంటున్నారు.

# తూర్కవడగంలో ఘోర అగ్ని ప్రమాదం.. 3 వేల క్వింటాళ్ల పత్తి దగ్ధం

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటనపై సమాచారం అందుకున్న నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి, ఎస్సై దుర్గ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందనే అంశంపై ఫ్యాక్టరీ నిర్వాహకులు, సిబ్బందిని విచారించారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 3 వేల క్వింటాళ్ల పత్తి నిల్వలు, జిన్నింగ్ యంత్ర సామాగ్రి పూర్తిగా దగ్ధమై సుమారు 4 కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాల్లో వెల్లడైంది. నష్ట పరిమాణాన్ని అధికారులు ఇంకా ఖరారు చేస్తున్నారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో కార్మికులు ఎవ్వరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. అగ్ని ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.


# ముఖ్యమంత్రి ముఖ్యమైన శాఖను గాలికి వదిలేశారు

## తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ముఖ్యమంత్రి ఎంతో ముఖ్యమైన శాఖ వైద్య శాఖను గాలికి వదిలేసారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలంలోని అలంపూర్ చౌరస్తాలో వంద పడకల ఆసుపత్రికి ఆదివారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. వంద పడకల ఆసుపత్రిలోని జనరల్ వార్డులు క్యాజువాలిటీ వార్డులను జాగృతి అధ్యక్షురాలు కవిత పరిశీలించారు. అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ.. అలంపూర్ నియోజకవర్గంకు ఆయు పట్టు అయినా వంద పడకల ఆసుపత్రి నిర్మాణము నాసిరకంగా నిర్మించడం జరిగిందన్నారు. ఆస్పత్రి నిర్మించి మూడేళ్లు గడిచినా వైద్య సేవలు ప్రజలకు అందించడంలో నాయకులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని అన్నారు. ప్రజల తిరుగుబాటును గమనించిన నాయకులు తూతూ మంత్రంగా వైద్య సేవలు అందిస్తూ 100 పడకల హాస్పిటల్‌ను ప్రారంభించారు.


ఇక్కడ వైద్యసేవల కోసం వచ్చే రోగులకు టెస్టులు గద్వాల జిల్లా కేంద్రానికి పంపించి అక్కడి నుండి రెండో రోజు రిపోర్టులు తెప్పించుకోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆసుపత్రిలో కల్పించవలసిన వైద్య సేవలు వైద్య పరికరాలు ఇప్పటివరకు సమకూర్చడంలో నాయకులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఆరోపించారు. 15 జిల్లాలో కూడా ఇలాంటి పరిస్తుతులున్నాయన్నారు. ప్రభుత్వం అండగా నిలబడి క్యాండర్‌ను కేటాయించాలి, ముఖ్యమంత్రి స్వంత జిల్లాలో అరకొర వసతులతో ఆస్పత్రిలో వైద్య సేవలు అందుతున్న రివ్యూ చేయకుండా సీఎం ఉన్నారన్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. అనంతరం రోగులతో, వైద్య సిబ్బందులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఉండవెల్లి మండలంలోని వంద పడకల ఆసుపత్రిని సందర్శించినట్టు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు.

# అప్పుల బాధ భరించలేక దంపతుల ఆత్మహత్య



కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. దాచారం గ్రామంలో పురుగుల మందు తాగి దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలో వడ్లకొండ శ్రీహర్ష, రుక్మిణి దంపతులు మృతి చెందారు. బెజ్జంకి కేంద్రంగా వస్త్ర దుకాణం నిర్వహిస్తున్న శ్రీహర్ష అప్పుల బాధతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనట్లు సమాచారం. వ్యాపార అవసరాల కోసం అనిల్ అనే వ్యక్తికి లక్షల రూపాయల మేర అప్పు ఇప్పించడంతో పాటు, అభిషేక్, రాజశేఖర్, భూపతిరెడ్డి, శ్రీనివాస్ నుంచి కూడా డబ్బులు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ అభిలాష్, భూపతిరెడ్డి శ్రీహర్షను తరచూ బెదిరించడంతో అతడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక శ్రీహర్ష, రుక్మిణి దంపతులు కలిసి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారని సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి అప్పుల వ్యవహారం, బెదిరింపులపై విచారణ చేపట్టారు. ఈ ఘటనతో దాచారం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# ఇన్‌స్టాలో లవ్.. లాడ్జ్‌లో బాలికపై గ్యాంగ్‌రేప్



పిల్లల స్మార్ట్‌ఫోన్ వినియోగం, సోషల్ మీడియా ఖాతాలపై తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఏర్పడే పరిచయాలు ప్రమాదకరమని హెచ్చరిస్తున్నాయి. అయితే, ఇటీవల చోటు చేసుకుంటున్న ఘటనలే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణలని పేర్కొంటున్నారు. తాజాగా, ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన రాహుల్ అనే యువకుడు, ప్రేమ పేరుతో ఇంటర్ విద్యార్థినిని నమ్మించి.. ఆ తర్వాత విజయవాడలోని ఓ లాడ్జికి తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులకు కంప్లైంట్ చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

అలాగే, మంగళగిరి పరిధిలో మరో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి నలుగురు యువకులు ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఘటన అనంతరం ఈ విషయం బయటకు చెబితే చంపేస్తాని నిందితులు బాలికను బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. ప్రాణ భయంతో బాలిక ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా సైలెంట్ గా ఉండిపోయింది. ఇక, బాలిక ప్రవర్తనలో మార్పును గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను ప్రశ్నించగా, జరిగిన విషయం చెప్పింది. వెంటనే తల్లిదండ్రులు మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.

# నియోజకవర్గంలో 143కి 100 సర్పంచ్‌లను గెలిపించుకున్న మొగాన్ని నేను

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు-ప్రజలే అసలైన దేవుళ్లు
- పదవి చిన్నదైనా సద్వినియోగం చేసుకుంటే అవకాశాలు పెద్దవిగా మారతాయి
- 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి అభివృద్ధిని పట్టించుకోలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందువల్లే రెండు సంవత్సరాల్లో రూ.1400 కోట్ల నిధులు తెచ్చాం
- కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలనుకోవడం మంచిదే,కానీ మాట్లాడే భాషలో సభ్యత ఉండాలి
- నా వయసు కేసీఆర్ కంటే ఎక్కువ-14 ఏళ్లు మంత్రిగా పని చేశాను
- నన్ను,పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఆడ-మగ అంటూ మాట్లాడడం సిగ్గుచేటు
- కేటీఆర్ ఆగమాగమై,మతిస్థిమితం లేక మాట్లాడుతున్నాడు
- బీఆర్ఎస్ ఫ్లెక్సీల్లో నా ఫోటో పెట్టడం నాకు సంతోషమే
- వాళ్ల బొమ్మ పెట్టుకుంటే ఓట్లు పడటం లేదు కాబట్టే నా ఫోటో వాడుకుంటున్నారు
- స్టేషన్ ఘనపూర్‌లో అన్ని పార్టీలకు ఒక్క మగాడు కడియం శ్రీహరినే
- నేను తీసుకున్న ప్రతి రాజకీయ నిర్ణయం నియోజకవర్గ అభివృద్ధి కోసమే





తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్,డిసెంబర్ 21: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలపడుతోందని మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గంలోని 143 గ్రామ పంచాయతీల్లో 98 పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని,ఇద్దరు రెబల్స్,ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కూడా త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నారని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక గ్రామ పంచాయతీలు గెలిచిన నియోజకవర్గం స్టేషన్ ఘనపూర్ అని పేర్కొన్నారు.దాదాపు 75 శాతం పంచాయతీల్లో విజయం సాధించడమే కాకుండా,సుమారు 1.25 లక్షల ఓట్లు కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులకు వచ్చాయని తెలిపారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఇది గొప్ప అవకాశమని,పదవి చిన్నదైనా సద్వినియోగం చేసుకుంటే పెద్ద అవకాశాలు వస్తాయని సూచించారు.అధికారం శాశ్వతం కాదని, ప్రజల మధ్య ఉండి నిజాయితీగా పనిచేసే వారినే ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందని,అవసరమైన నిధులు అడిగిన వెంటనే విడుదల చేసే ముఖ్యమంత్రి ఉన్నారని చెప్పారు.సర్పంచులకు ఎమ్మెల్యే,ఎంపీ పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.గత రెండేళ్లలో గ్రామపంచాయతీ భవనాలు,అంగన్‌వాడీ కేంద్రాలు సహా అనేక అభివ ృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలకు అభివ ృద్ధి నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలను సర్పంచులే నిర్వహించాలని సూచించారు.అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అభివృద్ధి జరగాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పేదలకే జరిగేలా సర్పంచులే బాధ్యత వహించాలని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందువల్లే గత రెండేళ్లలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి సుమారు రూ.1400 కోట్ల నిధులు తీసుకురాగలిగామని చెప్పారు.గతంలో 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి నియోజకవర్గ అభివ ృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు.కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ,ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యం మంచిదేనని,అయితే ఆ లక్ష్యాన్ని పెట్టుకున్నవారు సభ్యత,సంస్కారం పాటించాలని అన్నారు.రాజకీయాల్లో విమర్శలు ఉండొచ్చు కానీ వ్యక్తిగత దూషణలు సరికాదని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,సర్పంచులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతం చేసిన పంచాయితీ వ్యవస్థను కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది

**గ్రామ స్వరాజ్యానికి పునాది వేసింది కాంగ్రెస్ పార్టీనే**

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బీజేపీ బలహీనపరుస్తుంది**

**కేంద్రం 90 శాతం నిధులను కేవలం 60 శాతం మాత్రమే చేయడం సరికాదు**

**నూతన ప్రజాప్రతినిధులు గ్రామానికి ప్రథమ పౌరులు**

**సర్పంచులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి**

**గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలి**

**వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**




తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి స్థానికశాసన సభ్యులు కడియం శ్రీహరి తోకలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు శాలువాలు బొకేలు అందజేసి ఘనంగా సత్కరించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి.అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ,...కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసిన పంచాయితీ వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.రాజీవ్ గాంధీ నేత ృత్వంలో చేసిన రాజ్యాంగ సవరణతో గ్రామ పంచాయితీలకు కేంద్రం నుంచి నేరుగా నిధులు వచ్చే విధానాన్ని కాంగ్రెస్ తీసుకొచ్చిందని ఎంపీ గుర్తు చేశారు.గ్రామ స్వరాజ్యానికి పునాది వేసింది కాంగ్రెస్ పార్టీనేనని,కానీ ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాలని చూస్తోందని అన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఇప్పటివరకు కేంద్రం 90 శాతం నిధులు ఇస్తున్న పరిస్థితి నుంచి,కేవలం 60 శాతం మాత్రమే ఇవ్వాలనే ప్రతిపాదన ముందుకు తేవడం వెనుక గ్రామీణ వ్యవస్థను బలహీనపర్చే బీజేపీ ఆలోచన స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.ఉపాధి హామీ పథకం గ్రామ పేదల జీవితాలకు భరోసా.అలాంటి పథకంలో కేంద్రం బాధ్యత తగ్గించుకోవడం గ్రామాలపై దాడి చేసినట్లే,అని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు.గ్రామాల్లో సర్పంచ్‌లుగా ఎన్నికైన కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించాలని, గ్రామాల హక్కుల కోసం గట్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గ్రామీణ వ్యవస్థకు అండగా నిలిచిందని,భవిష్యత్తులో కూడా గ్రామ స్వరాజ్యాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్‌దేనని ఎంపీ స్పష్టం చేశారు.నూతన ప్రజాప్రతినిధుల గెలుపు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.తాను ఎంపీగా గెలిచినప్పుడు ఎంత సంతోషంగా ఉందో,మీరు గెలిచినప్పుడు కూడా అంతే సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఇంటిని చక్కదిద్దే మహిళలు గ్రామాన్ని కూడా చక్కగా అభివృద్ధి చేయగలరని అన్నారు.మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని,తక్కువ కాకూడదని నిరూపించేలా పని చేయాలని మహిళా ప్రజాప్రతినిధులకు ఎంపీ పిలుపునిచ్చారు.సర్పంచులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని,గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని సూచించారు.సర్పంచ్ ల గెలుపుకు ఒకవైపు కాంగ్రెస్ పార్టీ కాగా,మరోవైపు కడియం శ్రీహరి కారణమని స్పష్టం చేశారు.కడియం శ్రీహరి ప్రజల కోసం కట్టుబడి పనిచేసినట్లే,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మీరు కూడా పని చేయాలని సూచించారు.తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లక్ష 28 వేలకుపైగా ఓట్లు నమోదయ్యాయని తెలిపారు.బీఆర్ఎస్‌కు సగం ఓట్లు మాత్రమే దక్కాయని,బీజేపీ పూర్తిగా గల్లంతైందని వ్యాఖ్యానించారు.రానున్న 2029లో ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని అన్నారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.సర్పంచులు,వార్డు సభ్యులు ఎమ్మెల్యేకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు.అవసరమైతే తన దృష్టికి కూడా సమస్యలను తీసుకురావాలని సూచించారు.కడియం శ్రీహరి పై ఉన్న నమ్మకంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివ ృద్ధికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేస్తున్నారని తెలిపారు.తాను కూడా తన ఎంపీ నిధుల నుంచి నియోజకవర్గ అభివ ృద్ధికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు.రానున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో కష్టపడి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన పార్టీగా తీర్చిదిద్దాలని కోరారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించే దిశగా క ృషి చేస్తున్నానని చెప్పారు.రానున్న రోజుల్లో మహిళలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని మహిళా ప్రజాప్రతినిధులకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య సూచించారు.





# గ్రూపు-3లో మెరిసిన విద్య కుసుమం




తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన అన్నం సత్యనారాయణ లలిత దంపతులకు రెండో సంతానం ఐన ప్రశాంత్ మొన్న తెలిపిన గ్రూపు-3 ఫలితాలలో ప్రతిభ చూపి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపిక య్యారు. ఎంఎస్సీ మేతమాటిక్స్ ఉస్మానియా యూనివర్సిటీ లో చదువుతూ గ్రూప్స్ కి ప్రేపిర్ ఐ గ్రూప్ 3 కి ఎంపికయ్యడు, తండ్రి సత్యనారాయణ టైలర్ వృత్తి, తల్లి వ్యవసాయ కూలీ చేస్తూ పిల్లలని చదివిస్తూ ఉద్యోగం వచ్చిన సందర్భంగా తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసారు,

# కాంగ్రెస్ పార్టీలో చేలిన రేగొండ యువ సర్పంచ్ మౌనిక అజయ్

## రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ బలోపేతం

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ మండలం కేంద్రంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించిన వారణాశి మౌనిక అజయ్ (అంజి) ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.సీనియర్ నాయకుల సమక్షంలో, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జీఎస్సార్) క్యాంపు కార్యాలయంలో ఈ చేరిక కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సర్పంచ్ మౌనిక అజయ్‌తో పాటు గ్రామ వార్డు సభ్యులు మైస సురేందర్, తడక ప్రియాంక నరేష్, పల్లె కళ్యాణి అశోక్, బోగి లలిత సారయ్య, మేకల రాజు లకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి వరకు అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. యువ నాయకులు,ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తోందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం సర్పంచ్ వారణాశి మౌనిక అజయ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసేందుకు క ృషి చేస్తానని తెలిపారు. మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, రైతు సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సర్పంచ్‌గా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి,జిల్లా నాయకుడు గండి తిరుపతి గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్మ సేవా సమితి షాద్‌నగర్ డివిజన్ కమిటీ 2026 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

## 2026లో నూతన దిశగా ముందుకు సాగుతాం-ఆరేకపూడి గాంధీ



తెలుగు గళం న్యూస్ రంగారెడ్డి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని రాసోయి హోటల్‌లో కమ్మ సేవా సమితి షాద్‌నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,సీవీఆర్ న్యూస్ అధినేత చలసాని వెంకటేశ్వర రావు,పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర అధ్యక్షులు ఆరేకపూడి గాంధీ క్యాలండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ,షాద్‌నగర్ కమ్మ సేవా సమితి ఏర్పాటైన నాటి నుంచి గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వనభోజనాలు,క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.రానున్న 2026 సంవత్సరంలో నూతన దిశ, కొత్త విధానాలతో ముందుకు సాగుతామని ప్రకటించారు.గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన ఐదు ఎకరాల భూమికి సంబంధించిన న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకుని,దాతల సహకారంతో అక్కడ భారీ నిర్మాణాలు చేపడతామని తెలిపారు.ఆ నిర్మాణాల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు,అవసరమైన బంధువుల సంక్షేమానికి వినియోగించే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.సంస్థ చేపడుతున్న కార్యక్రమాలపై విమర్శలు చేసే వారు చేస్తూనే ఉంటారని,వాటిని పట్టించుకోకుండా సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు.కమ్మ కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చలసాని వెంకటేశ్వర రావు,ఆరేకపూడి గాంధీతో పాటు కోశాధికారి నాగభూషణం,హైదరనగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు,షాద్‌నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు పాతూరి వెంకటరావు,కార్యదర్శి పినపా ప్రభాకర్,కోశాధికారి వట్టికొండ ఏరయ్య,సలహాదారులు గుదే వసంతరావు,బదారుపల్లి నాగేశ్వరరావు,మక్కపాటి మల్లేశ్వరరావు,కొత్రపాటి శ్రీనివాస రావు,మండవ మురళీధర రావు,నాయకులు రామసుబ్బారావు,హరికృష్ణ,పీతం అనిల్,కట్టా హరి తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భారీ జన సందోహంతో

# అన్నారుగూడెంలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయోత్సవ ర్యాలీ

## నలు దిక్కు లొక్కటయ్యేలా కదిలిన జనం





తల్లాడ డిసెంబర్ 21, గళం న్యూస్ : అన్నారుగూడెంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గొడ్ల ప్రభాకర్ అఖండ విజయం సాధించిన సందర్భంగా ఆదివారం ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ అత్యధిక మంది ప్రజానీకంతో కోలాన్రృత్యాలతో,డప్పు వాయిద్యాలతో ఈ విజయోత్సవ ర్యాలీని చేపట్టారు.తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన ఈ మహా ర్యాలీ కనీ విని ఎరగని రీతిలో పరిసర ప్రాంత ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభిమానులు,దొడ్డ శ్రీనివాసరావు అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన అభినందన సభలో నాయకులు మాట్లాడుతూ మాపై విశ్వాసం ఉంచి గ్రామాభివృద్ధికి అడుగులు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ,మీ నమ్మకాన్ని వమ్మి చేయకుండా గ్రామ అభివ ృద్ధే ధ్యేయంగా మా శక్తి కి మించి కష్టపడి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు శక్తికి మించి పాటుపడతామని తెలియజేశారు.కుల మతాలు,పార్టీ విభేదాలు,వర్ణ వివక్షలు లేకుండా కష్టపడి పని చేస్తామని మాట ఇస్తూ మీ అందరి ఆదరాభిమానాలకు మరొకసారి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సభాముఖంగా వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారుగూడెం గ్రామం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలార్, బాలపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కోసూరి ధనలక్ష్మి,తల్లాడ గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్నబ్బాయి, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, అన్నారుగూడెం గ్రామ సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం, గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్),సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, టిడిపి నాయకులు దుగ్గినేని వెంకటయ్య, బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు,పొన్నం కృష్ణయ్య,దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, సుంకర రోశయ్య, రాజారావు,పులి నరసింహయ్య,గోన వీరయ్య,షేక్ బాబు, మాగం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధికంగా పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నుంచి గాంధీ పేరును తొలగింపు అప్రజా స్వామీకం

### లౌకిక దేశంలో మోడీ-అమిత్ షా పప్పులు ఉడుకవు

### రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బిజెపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుంది

### పథకాల పేర్లు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వాల మీద భారాన్ని మోపే ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

### కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం




తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/డిసెంబర్ 21వరంగల్ జిల్లా :జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ గారి పేరును తొలగించి 'వికసిత్ భారత్ జి.రామ్.జి' పేరుతో కొత్త పథకాన్ని తీసుకు వస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలకు నిరసనగా ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు నేడు వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ జాతీయ రహదారి పై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బైఠాయించి మోడీ డౌన్ డౌన్ అంటూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ఈ సందరరేగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..బీజేపీ నేతలు అధికారం ఉంది కదా అని దుర్మార్గమైన నిర?యం తీసుకుందని ఎమ్మెల్యే నాగరాజు గారు విమర్శించారు. ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా తీసుకున్న నిర?యాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అట్టడుగు పేద ప్రజలకు కరువు కాటకాల్లో ఉన్నపుడు కాంగ్రెస్ తీసుకున్న గొప్ప పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆరోపించారు. సోనియా, రాహుల్ మీద కోపంతో ఇలాంటి నిర?యాలు తీసుకోవడం సరికాదని ఆక్షేపించారు. పార్లమెంట్‌లో ఈ చట్టం వెనక్కి తీసుకొనేంత వరకూ పల్లెలు ఏకం కావాలని పిలుపునిచ్చారు...

గాంధీ కుటుంబం పేరు వింటేనే బిజెపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు గాడ్సేను పూజించేవారు కావడం వల్ల గాంధీ పేరుని తొలగించాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు అప్పటి ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ తో చర్చించి జాతీయ ఉపాధి పథకాన్ని తీసుకువచ్చిన సోనియా గాంధీ గారు. నేడు ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించడం అప్రజా స్వామికమనీ స్పష్టం చేశారు మహాత్మా గాంధీ పేరు ప్రజల హ ృదయాల నుంచి ఎవరు చెప్పలేరన్నారు..రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బిజెపి తరలిపోయిందని మన మనుస్మ ృతి అమలు చేయాలని పన్నాగం చేస్తుందని ఆరోపించారు గాంధీ నెహ్రూ వారి సత్యాన్ని మరిపించాలనే ప్రయత్నాలు ఫలించావన్నారు లౌకిక దేశంలో మోడీ అమిత్యాల పప్పులు స్పష్టం చేశారు కులం మతం పేరుతో రాజకీయాలు చేసే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీని ప్రధాని కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని వ్యాఖ్యానించారు...

మహాత్మా గాంధీ ఉపాధి కల్పన పేరును మారుస్తూ, ఖర్చుల భారం 60 శాతం కేంద్రం %--% 40 శాతం రాష్ట్ర ప్రభుత్వంపై మోపే విధంగా కొత్త కొత్త చట్టాలను తీసుకువస్తున్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.

ఈ సందరరేగా జిల్లా అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూ...కేంద్రం తీసుకున్న తాజా నిర?యం ప్రతి భారతీయుణి? గౌరవాన్ని దెబ్బతినేలా ఉందన్నారు కరువు కాటకాలు ఆర్థిక నష్టాలు సమయంలో అట్టడుగు పేదలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు కోట్లాది పేద కుటుంబాలకు ఉపాధి గౌరవాన్ని కల్పించిన ఈ గొప్ప పథకాన్ని నేడు బిజెపి ప్రభుత్వం నిర్వేర్యం చేస్తుందని విమర్శించారు సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై ఉన్న కక్షతోనే కేంద్రం ఇలాంటి నిర?యాలు తీసుకువస్తుందని ఆరోపించారు ఇది ప్రజాస్వామ్యానికి సామాజిక న్యాయానికి విరుద్ధమని స్పష్టం చేశారు పార్లమెంట్లో ఈ చట్టాన్ని పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు గ్రామాలు ప్రజలు ఏకం కావాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు అందరూ ఒకదాటిపైకి వచ్చి ఈ అన్యాయ నిర?యానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు...మహాత్మా గాంధీ ఉపాధి కల్పన పేరును మారుస్తూ, ఖర్చుల భారం 60 శాతం కేంద్రం %--% 40 శాతం రాష్ట్ర ప్రభుత్వంపై మోపే విధంగా కొత్త కొత్త చట్టాలను తీసుకువస్తున్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది."

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




### తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన శ్రీమతి ఇనాపనూరు అచ్చమ్మ



తల్లాడ గళం న్యూస్: శ్రీమతి ఇనపనూరి అచ్చమ్మ నీ శాలువాతో సత్కరించి వార్డ్ మెంబర్స్ కి లక్ష్మీపురం గ్రామ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా.సుధాకర్ ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, లక్ష్మీపురం ఉపసర్పంచ్ బండి బాలశౌరి, ఓబుల సీతారామరెడ్డి, భాగం ప్రభాకర్ చింటూ, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ లక్ష్మీపురం ప్రజానీకం ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

### పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/డిసెంబర్ 21 వరంగల్ జిల్లా:వర్ధన్నపేట టౌన్ సమీపంలో నూతనంగా శ్రీ సాయి ఆదిత్య ఫిల్లింగ్ స్టేషన్ హిందుస్థాన్ పెట్రోలియం బంక్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా బంక్ యాజమాన్యం ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి బంక్ యాజమాన్యం సాయి స్వరూప్ - సాహితీలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బంక్ యాజమాన్యం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపాలిటి కేంద్రం లో ప్రభుత్వ విప్ పర్యటన

### తాగు నీటి సమస్య పరిష్కారనికి ఆదేశాలు జారీ








తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం లోని 15వ వార్డు ఆర్లగడ్డ తాండలో ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పర్యటించడం జరిగింది. ఎమ్మెల్యే ఆర్లగడ్డ తండా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా తండ లో నీటి సమస్య గురించి ఎమ్మెల్యేకి వివరించగా ఎమ్మెల్యే తక్షణమే మిషన్ భగీరథ ట్యాంక్ రిపేర్ చేయించి తాగునీటి నీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు తగు సూచనలు చెయ్యడం జరిగింది అన్నారు, త్వరితగతిన నీరు వచ్చే విధంగా చూడాలి అన్నారు,అదేవిధంగా ఆర్ల గడ్డ తండకు రోడ్లతో పాటు డ్రైనేజీ కట్టడం కోసం టెండర్ నిర్వహించడం జరిగింది ఆ పనులు కూడా త్వరితగతిన మొదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రామ్ లాల్,మరిపెడ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాగృతిలో చేరిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ మండల సీనియర్ నాయకులు




తెలుగు గళం న్యూస్ కరీంనగర్: కరీంనగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాగృతిలో చేరారు.కరీంనగర్‌లోని జాగృతి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో,మండల ఇంచార్జ్ జంగ అపర్ణ సాగర్ ఆధ్వర్యంలో కమాగ్రి అంజనేయులు,దాసరి అంజలి,పుల్లురి శ్యామల,కారుపాకల శ్రీలత,బీస లక్ష్మీ జాగృతిలో చేరారు.ఈ సందర్భంగా జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ నూతనంగా చేరిన నాయకులకు జాగృతి కండువాలు కప్పి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,..జాగృతి అధినేత్రి కవిత నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.బడుగు,బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా జాగృతి పనిచేస్తోందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని,ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం కోల్పోయిన కారణంగానే నాయకులు జాగృతిలో చేరుతున్నారని హరిప్రసాద్ విమర్శించారు.2029లో తెలంగాణ రాష్ట్రానికి కవిత నాయకత్వం వహించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాగృతి ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి,జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్,చంటి శ్రీనివాస్,అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్,యువజన నాయకుడు హుస్నాబాద్ రాజ్‌కుమార్,జిల్లా నాయకుడు బసవేణి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## భద్రతా చట్టాలు–వాక్స్వాతంత్ర్యం మధ్య గాదె ఇన్నయ్య కేసు

గాదె ఇన్నయ్య అరెస్ట్‌తో తెలంగాణలో మళ్లీ ఒక సున్నితమైన ప్రశ్న ముందుకొచ్చింది.దేశ భద్రత పేరుతో అమలవుతున్న కఠిన చట్టాలు,మరోవైపు ప్రజాస్వామ్యంలో మూలస్తంభమైన వాక్స్వాతంత్ర్యం–ఈ రెండింటి మధ్య సరిహద్దు ఎక్కడ మొదలవుతుంది? ఎక్కడ ముగుస్తుంది? అన్న చర్చకు ఈ ఘటన దారితీస్తోంది.మాజీ మావోయిస్టు నేతగా గతం కలిగిన గాదె ఇన్నయ్య,తరువాత ప్రజా జీవితం వైపు మళ్లి ఆశ్రమం నిర్వహిస్తూ సామాజిక కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తిగా పరిచయం అయ్యారు. అయితే,ఇటీవల మరణించిన మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి అంత్యక్రియ సభలో చేసిన ప్రసంగమే ఆయనపై కేసుకు కారణమైంది.నిషేధిత సంస్థ సీపీఐ (మావోయిస్టు)ను ప్రోత్సహించేలా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో ఎన్ఐఏ ఆయనను అరెస్ట్ చేసింది.ఇక్కడ కీలకంగా పరిశీలించాల్సింది ఒకటే.ప్రసంగం నిజంగా నిషేధిత సంస్థ కార్యకలాపాలకు ప్రత్యక్షంగా ప్రోత్సాహమా? లేక భావోద్వేగపూరిత వ్యాఖ్యలుగా మిగిలిపోయాయా? అన్నది న్యాయపరంగా స్పష్టతకు రావాల్సిన అంశం.కేవలం ఒక సభలో చేసిన మాటలే దేశ భద్రతకు ముప్పుగా మారాయంటే,దానికి సంబంధించిన ఆధారాలు అత్యంత బలంగా ఉండాలి.ఇదే సమయంలో,దేశవ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమాన్ని పూర్తిగా అణచివేయాలన్న కేంద్ర ప్రభుత్వ దృఢమైన వైఖరి కూడా ఈ అరెస్ట్‌లో ప్రతిబింబిస్తుంది.గత కొన్నేళ్లుగా మావోయిస్టు నెట్వర్క్‌ను ఛిన్నాభిన్నం చేయడంలో భద్రతా బలగాలు విజయం సాధిస్తున్నాయి.ఆ క్రమంలో భావజాల ప్రచారంపైనా కఠిన చర్యలు తీసుకోవాలన్న నిర్ణయం ప్రభుత్వానికి ఉంది.ఈ దృష్టితో చూస్తే,ఎన్ఐఏ చర్యను పూర్తిగా విస్మరించలేం.కానీ మరో కోణం కూడా అంతే ముఖ్యమైనది.ప్రజాస్వామ్యంలో భావ వ్యక్తీకరణ, విమర్శ,భావజాల చర్చ అన్నవి నేరాలుగా మారిపోతే,సమాజం మౌనానికి అలవాటు పడే ప్రమాదం ఉంది.గతంలో అనేక సందర్భాల్లో యూఏపీఏ వంటి చట్టాలు విచారణకన్నా శిక్షలా మారాయన్న విమర్శలు ఉన్నాయి.అరెస్టు సులభం,బెయిల్ కష్టం–ఈ వాస్తవం న్యాయవ్యవస్థ ముందున్న పెద్ద సవాలే.గాదె ఇన్నయ్య కేసు కేవలం ఒక వ్యక్తి అరెస్ట్ వరకే పరిమితం కాదు.ఇది రేపు పౌర హక్కుల కార్యకర్తలు,రచయితలు,ప్రసంగకర్తలపై కూడా ప్రభావం చూపే మాదిరి ఉదాహరణగా మారే అవకాశం ఉంది.అందుకే ఈ వ్యవహారంలో విచారణ పూర్తిగా పారదర్శకంగా,ఆధారాల ఆధారంగానే సాగాల్సిన అవసరం ఉంది.చివరగా చెప్పాలంటే–దేశ భద్రత రాజీపడకూడదు.అదే సమయంలో ప్రజాస్వామ్య హక్కులు కూడా కుదించబడకూడదు.ఈ రెండు మధ్య సమతౌల్యం పాటించడమే నిజమైన ప్రజాస్వామ్య బలం.గాదె ఇన్నయ్య కేసులో ఆ సమతౌల్యం ఎలా నిలుస్తుందోనే రాష్ట్రం,దేశం గమనిస్తోంది.

## పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి కూలీల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

### గాంధీ పేరును తొలగించడం బీజేపీ కుట్ర-సీపీఎం



తెలుగు గళం న్యూస్ అయినవోలు,డిసెంబర్ 21: గ్రామీణ ఉపాధి కూలీల కోసం అనేక పోరాటాల ద్వారా యూపీఏ-1 ప్రభుత్వ హయాంలో సాధించుకున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నుంచి గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమని సీపీఎం అయినవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.మహాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టం నుంచి గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో జీవో కాపీలను దగ్ధం చేశారు.అనంతరం ఒంటిమామిడిపల్లిలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ,..కమ్యూనిస్టుల నిరంతర పోరాటాల ఫలితంగా తీసుకొచ్చిన మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ఇప్పుడు తీసుకొచ్చిన భారత్ రోజ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) బిల్లు-2025 (వీబీజీ రామ్ జీ బిల్లు) ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని ఒక పథకంగా మార్చి,కూలీల హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోందన్నారు.శ్రీరాముని పేరుతో ప్రజలను మోసం చేస్తూ,కూలీల కడుపు కొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీజీ రామ్ జీ బిల్లు' తీసుకురావడం ద్వారా ఉపాధి కూలీల పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరిని స్పష్టంగా చూపుతోందన్నారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని,నిధులను పెంచడంతో పాటు కూలీల వేతనాలు పెంచి,పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.చట్టం వైఫల్యం చెందాలనే ఉద్దేశంతోనే దాన్ని పథకంగా మార్చారని ఆరోపించారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ,ఆర్ఎస్ఎస్ పాత్ర లేకపోవడంతోనే స్వాతంత్ర్య పోరాట యోధుల పేర్లను,గాంధీజీ పేరును తొలగించే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పనిదినాలు,వేతనాలు పెంచాలని ఎన్నిసార్లు కోరినా కేంద్రం పట్టించుకోలేదన్నారు.ఇంతకు ముందు ఉన్న 90 శాతం కేంద్ర వాటాను తగ్గించి,కొత్త బిల్లులో రాష్ట్రాలపై 40 శాతం భారం మోపడం ప్రజావ్యతిరేక చర్య అని విమర్శించారు.కేంద్రం విడుదల చేసిన నిధులకంటే అధికంగా అయ్యే ఖర్చును రాష్ట్రాలే భరించాలనే నిబంధన అన్యాయమన్నారు.ఉపాధి హామీ చట్టంలో ఉన్న నిరుద్యోగ భృతిని తొలగించడంతో పాటు,కూలీల సంఖ్యను కూడా తగ్గించారని ఆరోపించారు.2047 నాటికి దేశాన్ని పూర్తిగా హిందూ దేశంగా మార్చాలనే లక్ష్యంతో బీజేపీ-ఆర్ఎస్ఎస్ దేశ పునాదులపై దాడులు చేస్తున్నాయని విమర్శించారు.ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక,విద్య,ఉపాధి హక్కులను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందన్నారు.పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గుండెకారి మహేందర్,కొంకాల నారాయణరెడ్డి,మడిగి నాగరాజు,మండల నాయకులు కొంకాల కవిత,లెంకల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రచార ఆరోపణతో గాదె ఇన్నయ్య అరెస్ట్-రాష్ట్రంలో ఉత్కంఠ



తెలుగు గళం న్యూస్ జనగామ/ హైదరాబాద్ జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలంలోని 'మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమం'నిర్వాహకుడు,మాజీ మావోయిస్టు నేత గాదె ఇన్నయ్య అరెస్ట్‌తో తెలంగాణలో భద్రతా వర్గాల్లో,రాజకీయ వర్గాల్లో చర్చకు తెరలేచింది.నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) అధికారులు ఆదివారం తెల్లవారుజామున ఆయనను అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు.అనంతరం నాంపల్లి ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.ఇటీవల మావోయిస్టు కీలక నేత కాతా రామచంద్రారెడ్డి మృతితో నిర్వహించిన అంత్యక్రియ సభలో గాదె ఇన్నయ్య చేసిన ప్రసంగమే ఈ కేసుకు కేంద్రబిందువుగా మారింది.ఆ సభలో ప్రజలను ఉద్దేశించి నిషేధిత ఉగ్రవాద సంస్థ సీపీఐ (మావోయిస్టు)కు అనుకూలంగా,ప్రోత్సహించే విధంగా వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో ఎన్ఐఏ కేసు నమోదు చేసింది.ఎన్ఐఏ ఆరోపణలు దర్యాప్తు సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం,గాదె ఇన్నయ్య ప్రసంగం ద్వారా ప్రజలను మావోయిస్టు భావజాలానికి ఆకర్షించే ప్రయత్నం చేశారని,నిషేధిత సంస్థ కార్యకలాపాలకు మద్దతు ఇచ్చేలా మాట్లాడినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయని,ఈ చర్యలు దేశ భద్రత,అంతర్గత శాంతిభద్రతలకు ముప్పుగా మారే అవకాశం ఉందని ఎన్ఐఏ పేర్కొంది.ఈ మేరకు ఆయనపై యూఏపీఏ చట్టంలోని పలు సెక్షన్లతో పాటు భారత న్యాయ సంహితా సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.కోర్టు చర్యలు నాంపల్లి ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు గాదె ఇన్నయ్యను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అనంతరం ఆయనను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.అవసరమైతే కస్టడీకి తీసుకుని మరింత విచారణ చేపట్టే అవకాశముందని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.

"ఆశ్రమం నేపథ్యం": గాదె ఇన్నయ్య గతంలో మావోయిస్టు ఉద్యమంతో సంబంధం ఉన్నప్పటికీ,తరువాత ప్రజా జీవితంలోకి వచ్చి'మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమం'ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రచారం ఉంది.అయితే,భద్రతా సంస్థలు మాత్రం ఆయన కార్యకలాపాలపై గత కొంతకాలంగా నిఘా కొనసాగిస్తున్నట్లు సమాచారం.

"రాష్ట్రవ్యాప్తంగా చర్చ": ఈ అరెస్ట్ ఘటనతోమావోయిస్టు అంశం మళ్లీ రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు వచ్చింది.ఒకవైపు భద్రతా సంస్థలు కఠిన చర్యలు అవసరమని చెబుతుండగా,మరోవైపు పౌర హక్కుల సంఘాలు వాక్స్వాతంత్ర్యంపై దృష్టి సారిస్తూ స్పందిస్తున్నాయి.యూట్యూబ్‌సోషల్ మీడియా వేదికలపై ఈ అరెస్ట్‌కు సంబంధించిన వీడియోలు,చర్చలు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి.ప్రభుత్వ వైఖరి,ఎన్ఐఏ దర్యాప్తు దిశపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది.తదుపరి పరిణామాలు ఈ కేసులో ప్రసంగానికి సంబంధించిన వీడియోలు,సభ నిర్వహణకు సంబంధించిన వివరాలు,ఇతర వ్యక్తుల పాత్రపై కూడా ఎన్ఐఏ విచారణ కొనసాగిస్తోంది.మరిన్ని అరెస్టులు లేదా నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు సూచిస్తున్నాయి.

## జనగామ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కుక్-కమ్-హెల్పర్స్ వంటల పోటీలు



తెలుగు గళం న్యూస్ జనగామ: జనగామ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ధర్మకంచ ప్రాంగణంలో కుక్-కమ్-హెల్పర్స్ వంటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పింకేశ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించారు.జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న కుక్-కమ్-హెల్పర్స్‌కు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ పోటీలను ఏర్పాటు చేశారు.జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన కుక్-కమ్-హెల్పర్స్ ఉత్సాహంగా పాల్గొని,ఆహార భద్రత, పరిశుభ్రత,ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ పోషక విలువలు గల రుచికరమైన వంటకాలను సిద్ధం చేశారు.ప్రతి మండలం నుంచి వచ్చిన సభ్యులు వివిధ కూరగాయలతో సృజనాత్మకమైన వంటకాలను అక్కడికక్కడే తయారు చేశారు.ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ధర్మకంచ విద్యార్థులు వండిన ఆహారాన్ని రుచి చూసి విజేతలను ఎంపిక చేయడం విశేషం.పోటీల ఫలితాల్లో మొదటి స్థానం-లక్ష్మి రెండవ స్థానం-సుజాత మూడవ స్థానం-హాసియ విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమానికి మధ్యాహ్న భోజన పథకం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి శంకర్ రెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ధర్మకంచ ప్రధానోపాధ్యాయుడు ఎం.కనకయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అదేవిధంగా ఇన్‌చార్జి ఉమాదేవి,నళిని (ఆపరేటర్),ప్రశాంత్ తదితర సిబ్బంది కార్యక్రమ విజయానికి విశేషంగా కృషి చేశారు.మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన,పోషక విలువలతో కూడిన భోజనం అందించాలనే లక్ష్యంతో ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## ధర్మసాగర్ మండలంలో శాంతియుతంగా ప్రమాణ స్వీకారోత్సవాలు నిర్వహించాలి

### డీజేలు,ర్యాలీలకు అనుమతి లేదు-పోలీసుల హెచ్చరిక



తెలుగు గళం న్యూస్ హన్మకొండ: ధర్మసాగర్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు ఈ నెల 22న జరగనున్న నేపథ్యంలో ఆయా కార్యక్రమాలను ప్రజలు,ప్రజాప్రతినిధులు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ధర్మసాగర్ మండల పోలీసులు సూచించారు.ప్రమాణ స్వీకారోత్సవాలు మరియు సంబంధిత వేడుకల సందర్భంగా డీజేలు,భారీ శబ్ద వ్యవస్థల వినియోగాన్ని నిషేధించినట్లు తెలిపారు.అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ర్యాలీలు నిర్వహించడం,రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం అనుమతించబోమని స్పష్టం చేశారు.పోలీసు శాఖ నిబంధనలు అతిక్రమించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామ ప్రజలు,ఎన్నికైన ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించి శాంతియుతంగా ప్రమాణ స్వీకారోత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని ధర్మసాగర్ మండల ఇన్‌స్పెక్టర్ కె.శ్రీధర్ రావు తెలిపారు.

## బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



ఖమ్మం, 21 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): సిటీ కాంగ్రెస్ ఓ.బీ.సీ చైర్మన్,46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో, 46 వ డివిజన్ లో ఉన్న ఏకైక చర్చి లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఫాస్టర్ రాము సూచన మేరకు ఏసునామా కీర్తనలు, భజనలతో ప్రాంగణమంతా మార్మోగిపోయింది. అక్కడకు విచ్చేసిన భక్తులనుద్దేశించి బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ, క్రైస్తవుల ఆరాధ్య దైవం ఏసుప్రభు మీ అందరికీ మంచి ఆరోగ్యం, ఐశ్వర్యం ఇవ్వాలని, ఏసు ను నమ్ముకున్న భక్తులకు, ఎల్లవేళలా మేలు జరుగుతుందని, అందరినీ ఆ ప్రభువు కాపాడుకుంటారని అన్నారు. ఈ సమస్త మానవాళికి ఆ ఏసు కృప, కరుణ ప్రసరించాలని, ప్రార్థనలు చేయవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. పాస్టర్ రాము మాట్లాడుతూ, బాణాల లక్ష్మణ్ ప్రతి సంవత్సరం ఈ చర్చ్ లో జరిగే వేడుకలకు, క్రమం తప్పకుండా వస్తారని, తాము అడగకపోయినా తెలుసుకుని మరి సెమీ క్రిస్మస్ వేడుకలు తను నిర్వహిస్తానని చెప్పి, ఏర్పాటు చేయించారని, వారికి ఆ ఏసు ప్రభువు మంచి రాజకీయ భవిష్యత్తును ఇవ్వాలని, ఆ ప్రభువును వేడుకున్నారు. అనంతరం అక్కడకు విచ్చేసిన భక్తులందరికీ భోజనం వడ్డించి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు మరాటి బీరేష్, డాక్టర్ వట్టికూటి ఉమా ప్రసాద్, యువ నాయకుడు ఆరూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు ఒకరు మృతి

### ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, గాయపడిన వారిని హాస్పిటల్ తరలింపు




ఖమ్మం/తిరుమలయపాలెం, 21 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): వరంగల్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీ ని, ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో ఒక్కరు మృతి చెందగా, బస్సులో ప్రయాణిస్తున్న 30 మందికి స్వల్ప గాయాలయ్యెనట్లు, ఖమ్మం రూరల్ ఏ.సీ.పీ తిరుపతి రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా వద్ద లారీ టైరు పంచార్ కావడంతో, లారీ క్లీనర్ మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో, బోధన్ డిపో చెందిన ఆర్టీసీ బస్సు ఒంగోలు నుంచి నిజామాబాద్ వెళ్తూ, లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో లారీ టైరు మారుస్తున్న క్లినర్ నితీష్ కుమార్ రామ్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకుని, ఘటన స్థలాన్ని హుటాహుటన చేరుకున్న తిరుమలపాలెం ఎస్సై జగదీష్ గాయపడిన ప్రయాణికులను, వైద్యశాలకు, మృతదేహాన్ని మార్చురీకి తరలించి, మృతుడు బీహారు కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ట్రాఫిక్ క్లియర్ చేసారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

# మెంతులను ఇలా వాడితే మీ చర్మ సౌందర్యం పెరుగుతుంది..
# అందంగా, కాంతివంతంగా కనిపిస్తారు

హెల్త్ న్యూస్, 21 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): మన వంట గదిలో ఉండే దినుసుల్లో మెంతులు కూడా ఒకటి. వంటల్లో వీటిని రుచి కోసం వాడుతూ ఉంటాం. మెంతులు ఎన్నో రకాల ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. షుగర్ వ్యాధిని తగ్గించడంలో, జుట్టు పెరుగుదలకు, బాలింతలల్లో పాలు బాగా రావడానికి ఇలా అనేక రకాలుగా మెంతులు మనకు సహాయపడతాయి. ఇవి మాత్రమే కాకుండా మన చర్మ సంరక్షణలో, చర్మ సౌందర్యాన్ని మెరుగుపరచడంలో కూడా మెంతులు మనకు దోహదపడతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. మెంతుల వల్ల మన చర్మానికి అనేక లాభాలు కలుగుతాయి. అయితే చర్మ సంరక్షణకు, సౌందర్యానికి మెంతులను ఎలా ఉపయోగించాలి.. అన్న విషయం చాలా మందికి తెలియదు. ఈ వివరాలను ఆయుర్వేద వైద్యులు వెల్లడిస్తున్నారు.

యవ్వనంగా కనిపించేందుకు..

మెంతులు ఒక స్క్రబ్ లాగా పనిచేస్తాయని చెప్పవచ్చు. మెంతులను వాడడం వల్ల చర్మ రంధ్రాలు లోతుగా శుభ్రపడతాయి. ఇవి ఎక్స్ ఫోలియేటర్ గా పని చేస్తాయి. దీని కోసం





మెంతులను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పేస్ట్ లాగా చేసి ముఖానికి రాసుకోవాలి. తరువాత సున్నితంగా మర్దనా చేసి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ముఖం తాజాగా కనపడుతుంది. అలాగే మెంతుల వల్ల అకాల వృద్ధాప్యం నివారించబడుతుంది. ముఖంపై ముడతలు, వృద్ధాప్య ఛాయలతో మనలో చాలా మంది బాధపడుతూ ఉంటారు. అలాంటి వారు మెంతులను వాడడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుంది. మెంతుల్లో విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలను తగ్గించడంలో సహాయపడతాయి. దీనికోసం ఒక టేబుల్ స్పూన్ మెంతి గింజల పేస్ట్ లో 3 చుక్కల నిమ్మరసం, 5 చుక్కల రోజ్ వాటర్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్ లాగా వేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై ముడతలు తగ్గుతాయి. ముఖ చర్మం బిగుతుగా తయారవుతుంది.

మచ్చలకు..

చర్మం రంగు మారడం, పిగ్మెంటేషన్ వంటి సమస్యలతో బాధపడే వారికి మెంతులు చక్కగా పని చేస్తాయి. మెంతుల్లో ఉండే విటమిన్ కె పిగ్మెంటేషన్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. రాత్రంగా నానబెట్టిన మెంతులను పేస్ట్ గాచేసి ముఖానికి రాసుకోవాలి. దీనిని 10 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తరువాత నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల పిగ్మెంటేషన్ సమస్య తగ్గుతుంది.

పొడి చర్మం ఉంటే..

పొడిచర్మం కారణంగా ముఖం అందాన్ని కోల్పోతుందనే చెప్పవచ్చు. నిర్జీవంగా మారిన చర్మాన్ని తిరిగి మృదువుగా మార్చడంలో మెంతులు మనకు దోహదపడతాయి. పొడిచర్మం సమస్యతో బాధపడే వారు 2 టేబుల్ స్పూన్ల మెంతి పేస్ట్ కి 1 టేబుల్ స్పూన్ పెరుగు, అర టేబుల్ స్పూన్ తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం పొడిబారడం తగ్గడంతో పాటు చర్మం మృదువుగా తయారవుతుంది. ఇలా చర్మ సౌందర్యానికి మెంతులను ఉపయోగించవచ్చు.

# గరం మసాలా పొడితో ఇన్ని లాభాలు ఉన్నాయా..?
# తరచూ తీసుకోవడం మరిచిపోకండి..!

హెల్త్ న్యూస్, 21 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): వెజ్ అయినా నాన్ వెజ్ అయినా కొన్ని రకాల ప్రత్యేకమైన వంటకాలకు మసాలా అవసరం అవుతుంది. మసాలా వేయకపోతే ఆయా వంటకాలకు రుచి రాదు. వంటకాలకు రుచిని అందించడంలో మసాలాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ క్రమంలోనే వంటలను బట్టి కొందరు భిన్నమైన మసాలాలను ఉపయోగిస్తారు. అయితే అన్నింటిల్లోకెల్లా గరం మసాలాను అధిక శాతం మంది ఉపయోగిస్తుంటారు. ఇది కేవలం వెజ్ వంటకాలకు మాత్రమే కాకుండా నాన్ వెజ్ వంటకాలకు కూడా కామన్‌గా ఉపయోగపడుతుంది. అద్భుతమైన రుచి, సువాసనను అందిస్తుంది. గరం మసాలాను వంటల్లో వేస్తే అప్పుడు వచ్చే వాసనకే కడుపు నిండిపోయిన భావన కలుగుతుంది. అయితే వాస్తవానికి ఆయుర్వేద ప్రకారం గరం మసాలా పొడి మనకు ఎన్నో లాభాలను అందిస్తుంది. దీన్ని వంటల్లో వాడడం వల్ల అనేక లాభాలు ఉంటాయి.

ఇందులో ఉండే మసాలా దినుసులు..

గరం మసాలా పొడిలో అనేక మసాలా దినుసులు కలిసి ఉంటాయి. జీలకర్ర, ధనియాలు, యాలకులు, దాల్చిన చెక్క, లవంగాలు, నల్ల మిరియాలు, బిర్యానీ ఆకులు, జాపత్రి, జాజికాయ వంటి మసాలా దినుసులతో గరం మసాలా పొడిని తయారు చేస్తారు. ఇవన్నీ ఆయుర్వేద ప్రకారం ఎన్నో ఔషధ గుణాలను, పోషక విలువలను కలిగి



ఉంటాయి. కనుక గరం మసాలా పొడి కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే మసాలా కనుక అప్పుడప్పుడు వాడాలి. తరచూ వాడితే జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా కడుపులో మంట, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. అయితే దీన్ని మోతాదులో అప్పుడప్పుడు వాడితే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. గరం మసాలా పొడిని మరీ అధికంగా వాడితే అసిడిటీ, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను కలగజేస్తుంది. కానీ దీన్ని తక్కువ మోతాదులో ఉపయోగిస్తే అదే జీర్ణ సమస్యలను తగ్గించే ఔషధంగా పనిచేస్తుంది. ఈ క్రమంలోనే గరం మసాలా పొడి వల్ల అనేక జీర్ణ సమస్యలను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, పొట్టలోని అసౌకర్యం తొలగిపోతాయి.

శరీరం వెచ్చగా ఉండేందుకు..

గరం మసాలా పొడిని వాడుతుంటే జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో మనం తినే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఏర్పడకుండా చూసుకోవచ్చు. అలాగే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. గరం మసాలా పొడిలో అనేక రకాల మసాలా దినుసులు ఉంటాయి కనుక దీన్ని వాడితే అనేక యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గుతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. గరం మసాలా పొడి థర్మోజెనెసిస్ అనే ప్రక్రియను కలగజేస్తుంది. అంటే శరీరానికి వేడిని అందిస్తుందన్నమాట. ఈ క్రమంలో ఈ పొడిని చలికాలంలో ఎక్కువగా ఉపయోగిస్తుంటే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. చలి నుంచి రక్షణ లభిస్తుంది.

బరువు తగ్గేందుకు..

గరం మసాలా పొడి వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే ఈ పొడి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక కీళ్లు, మోకాళ్ల నొప్పులను తగ్గిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. షుగర్ ఉన్నవారికి ఈ పొడి ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ఈ పొడిలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. ఐరన్, మెగ్నిషియం, మాంగనీస్ వంటి మినరల్స్‌ను పొందవచ్చు. ఇలా గరంమసాలా పొడి మనకు అనేక లాభాలను అందిస్తుంది. కానీ దీన్ని మోతాదులోనే తీసుకోవాల్సి ఉంటుంది.

## మెస్సీ భారత పర్యటనకు అక్షరాలా రూ.100 కోట్ల ఖర్చు?



స్పోర్ట్స్ న్యూస్, 21 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): సాకర్ స్టార్ లియోనెల్ మెస్సీ ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. మెస్సీ పర్యటన కోసం అతనికి రూ. 89 కోట్లు చెల్లించినట్లు ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు దత్తా వెల్లడించారు. మెస్సీ కోల్ కతా పర్యటనలో చోటుచేసుకున్న ఘటనపై ఆయన అరెస్టై పోలీసుల కస్టడీలో ఉన్నాడు. విచారణలో శతద్రు మెస్సీ పర్యటన గురించి కీలక విషయాలు వెల్లడించాడని సమాచారం. పోలీసుల విచారణలో శతద్రు చెప్పిన విషయాల ప్రకారం.. మెస్సీ స్టేడియంలోకి రాగానే అనేకమంది తాకడం, కౌగిలించుకోవడం వంటి చర్యలు జరిగాయని, దాంతో అతను అసౌకర్యానికి గురయ్యాడని, అందుకే కేటాయించిన సమయం కంటే ముందుగానే అక్కడి నుంచి వెళ్లిపోయాడని చెప్పాడు.

కోల్ కతా ఈవెంట్లో మైదానంలోకి వచ్చేందుకు 150 మందికి మాత్రమే పాసులు ఉన్నాయని, అంతకు మూడింత మంది రావడంతో పరిస్థితి అదుపు తప్పిందని తెలిపారు. మెస్సీ పర్యటనకు మొత్తం రూ.100 కోట్లు ఖర్చవ్వగా.. మెస్సీకి రూ.89 కోట్లు, భారత ప్రభుత్వానికి రూ.11 కోట్లు పన్నుగా చెల్లించామని తెలిపారు. ఈ నిధుల్లో 30 శాతం స్పాన్సర్ల ద్వారా, మరో 30 శాతం టిక్కెట్ల విక్రయం ద్వారా సేకరించామని చెప్పాడు.

## ఫుట్‌బాల్ దిగ్గజంతో అపురూప క్షణాలు.. జీవితంలో మర్చిపోలేనంటున్న టీమిండియా పేసర్..!



స్పోర్ట్స్ న్యూస్, 21 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): మహిళల వన్డే ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదిస్తున్న లో భారత పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ తాజాగా జీవితకాల క్షణాలను చవిచూసింది. 'గోట్ ఇండియా టూర్ 2025'లో భారత పర్యటనకు వచ్చిన ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీతో ఫొటోలు దిగి మురిసిపోయింది. సాకర్ మాంత్రికుడితో మాట్లాడడం.. జెర్సీని స్వీకరించడం వంటివి మర్చిపోలని క్షణాలని అంటోంది రేణుకా. మెస్సీ ఢిల్లీ టూర్ సందర్భంగా దిగిన ఫొటోలను శనివారం ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది భారత పేస్ గన్.

గోట్ ఇండియా టూర్ 2025లో భారత్‌కు వచ్చిన మెస్సీ బృందం ఢిల్లీలో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్కడి పురాణా ఖిలాలో అడిడాస్ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ ఈవెంట్‌లో భారత అథ్లెట్లు, క్రీడాకారులు మెస్సీ బృందాన్ని కలిశారు. సాకర్ లెజెండ్‌ను కలిసిన క్షణాలను గుర్తు చేసుకున్న రేణుకా ఠాకూర్ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది. 'ప్రపంచకప్‌ను అందుకోవడం ఎంతటి గొప్ప ఫీలింగ్ ఇస్తోందో ఈ రెండు జతల చేతులకు తెలుసు. ఈ కలను సాకారం చేసినందుకు అడిడాస్ ఇండియాకు కృతజ్ఞతలు' అని రేణుకా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొంది.

వరల్డ్ కప్ విజేతగా మెస్సీని కలిసిన రేణుకకు.. అతడు తన పదో నంబర్ జెర్సీని కానుకగా ఇచ్చాడు. ఆ తర్వాత రేణుక తన వెంట తీసుకొచ్చిన బంతిపై అర్జెంటీనా స్టార్ ఆటోగ్రాఫ్ ఇచ్చాడు. దాంతో.. ఫుట్‌బాల్ దిగ్గజాన్ని కలవడం ద్వారా జీవితకాల కల సాకారం కావడంతో చాలా థ్రిల్కు.. సంతోషానికి లోనయ్యానని చెప్పింది మ్యాచ్ విన్నర్. స్వదేశంలో ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో రేణుక ఆరు మ్యాచుల్లో 3 వికెట్లతో రాణించింది. 2-25తో అత్యుత్తమ ప్రదర్శన చేసింది. పొట్టి ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ.. డిసెంబర్ 21 నుంచి శ్రీలంకతో జరుగబోయే టీ20 సిరీస్ కోసం రేణుక సిద్ధమవుతోంది.


# కచ్చితంగా ఫామ్‌లోకి వస్తా.. : సూర్యకుమార్

స్పోర్ట్స్ న్యూస్, 21 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): స్వదేశం వేదికగా జరిగే ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ టోర్నీకి భారత క్రికెట్ సైన్యం సిద్ధమైంది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగబోతున్న టీమ్ఇండియా పలు అనూహ్య మార్పులతో రాబోతున్నది. శనివారం బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో కార్యదర్శి దేవజిత్ సైకియా అధ్యక్షతన అజిత్ అగార్కర్ నేతృత్వంలో భేటీ అయిన సీనియర్ సెలెక్షన్ కమిటీ 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. సూర్యకుమార్‌యాదవ్ కెప్టెన్‌గా ఎంపిక చేస్తూ అంచనాలకు అందని నిర్ణయాలు తీసుకుంది.

భారత ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా భావిస్తున్న శుభ్‌మన్‌గిల్‌కు అనుకోని షాక్ ఎదురుకాగా, సూపర్ ఫామ్‌తో జార?ండ్‌ను తొలిసారి ముస్తాక్ అలీ టీ20 టోర్నీ విజేతగా నిలుపడంలో కీలకంగా వ్యవహరించిన ఇషాన్ కిషన్‌కు ఊహించని పిలుపు దక్కింది. సూపర్ ఫినిషర్‌గా అందరి మన్ననలు అందుకున్న యూపీ హార్డ్ హిట్టర్ రింకూసింగ్ పట్ల సెలెక్టర్లు నమ్మకాన్ని ఉంచారు. మరోవైపు వికెట్‌కీపర్, బ్యాటర్‌గా రాణిస్తున్న జితేశ్‌శర్మకు నిరాశ ఎదురుకాగా, సూపర్‌ఫామ్‌తో అలరిస్తున్న హైదరాబాదీ డాషింగ్ బ్యాటర్ తిలక్‌వర్మ తొలిసారి టీ20 ప్రపంచకప్‌నకు ఎంపికయ్యాడు. మొత్తంగా గిల్‌కు మొండిచేయి చూపించిన సెలెక్టర్లు ప్యాకెట్ డైనమైట్‌గా పిలుచుకునే ఇషాన్ కిషన్‌ను వికెట్‌కీపర్, టాపార్డర్ బ్యాటర్‌గా జట్టులోకి తీసుకున్నారు.

గిల్‌కు షాక్, ఇషాన్ రీఎంట్రీ: టీమ్ఇండియా వన్డే, టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు పొట్టి ప్రపంచకప్‌లో బెర్తు దక్కలేదు. తాజాగా దక్షిణాఫ్రికాతో ముగిసిన టీ20 సిరీస్‌లో గిల్ అంతగా ఆకట్టుకోలేకపోయాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో 4, 0, 28 పరుగులతో తీవ్రంగా నిరాశపరిచాడు. ఓవైపు అభిషేక్‌శర్మ ఆది నుంచే బౌలర్లపై విరుచుకుపడుతుంటే టెస్టులతో పాటు వన్డేల్లో రాణిస్తున్న గిల్ టీ20ల్లో ఆ స్థాయి ప్రదర్శన కనబర్చలేకపోతున్నాడు. మొదట్లో వికెట్ చేజార్చుకుని జట్టుపై ఒత్తిడి తీసుకొస్తున్నాడు. వీటిని పరిగణనలోకి తీసుకున్న సెలెక్టర్లు టాపార్డర్‌లో వికెట్‌కీపర్, బ్యాటర్ అవసరాన్ని గమనించి సంజూ శాంసన్‌తో పాటు ఇషాన్ కిషన్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఫిట్‌నెస్, గాయాల కారణంగా ఈ ఏడాది టీమ్ఇండియాకు దూరంగా ఉన్న ఇషాన్ కిషన్..ఇటీవల ముగిసిన ముస్తాక్ అలీ టోర్నీలో సత్తాచాటాడు. సూపర్‌ఫామ్ కనబరుస్తూ జార?ండ్‌ను విజేతగా నిలుపడంలో కీలక భూమిక పోషించాడు. ఎక్కడ కోల్పోయాడో అక్కడే సాధించుకోవాలన్న పట్టుదలతో కసిగా ఆడి తిరిగి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. ముస్తాక్ అలీ ఫైనల్లో ఇషాన్ చేసిన మెరుపు సెంచరీ..సెలెక్టర్ల దృష్టిని బాగా ఆకర్షించింది.

తిలక్ తొలిసారి: టీ20 ఫార్మాట్‌లో టీమ్ఇండియా తరఫున నిలకడగా రాణిస్తున్న హైదరాబాదీ తిలక్‌వర్మ జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. కీలకమైన మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే తిలక్ తనదైన శైలిలో ఇన్నింగ్స్‌కు ఇరుసులా మారుతున్నాడు. సఫారీలతో ఆఖరి పోరులో





దూకుడుతో పాటు సమయోచిత బ్యాటింగ్‌తో హార్దిక్ పాండ్యాతో కలిసి జట్టు భారీ స్కోరుకు బాటలు వేశాడు. దీనికి తోడు ఆసియాకప్ ఫైనల్లోనూ సహచర బ్యాటర్లు విఫలమైనా..ఒత్తిడి దరిచేరకుండా దాయాది పాకిస్థాన్ బౌలర్లను దీటుగా ఎదుర్కొని జట్టును విజేతగా నిలుపడంలో తిలక్ విజయవంతమయ్యాడు. మరోవైపు కెప్టెన్ సూర్యకుమార్ ఫామ్ ఆందోళన కల్గిస్తుండగా, శివమ్‌దూబే, హార్దిక్‌పాండ్యా, రింకూసింగ్‌తో బ్యాటింగ్ బలంగా ఉన్నది.

బుమ్రా సారథ్యంలో: మెగాటోర్నీలో బౌలింగ్ దళానికి జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యం వహించనున్నాడు. అర్ష్‌దీప్‌సింగ్, హర్షిత్‌రానాతో కలిసి బుమ్రా పేస్ బాధ్యతలు పంచుకోనుండగా, కుల్దీప్‌యాదవ్, వరుణ్ చక్రవర్తి స్పిన్ తంత్రంతో కట్టడి చేయనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్లుగా వాషింగ్టన్ సుందర్, అక్షర్‌పటేల్ ఎంపిక కాగా, శివమ్‌దూబే, రింకూసింగ్ ఫినిషర్లుగా వ్యవహరించనున్నారు. ఇదిలా ఉంటే వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో జరుగనున్న టీ20 సిరీస్‌కు ఇదే జట్టు బరిలోకి దిగనుంది.

జట్టు వివరాలు : సూర్యకుమార్(కెప్టెన్), అభిషేక్‌శర్మ, తిలక్‌వర్మ, హార్దిక్‌పాండ్యా, శివమ్‌దూబే, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్, హర్షిత్‌రానా, శాంసన్, సుందర్, వరుణ్ చక్రవర్తి, ఇషాన్ కిషన్, రింకూసింగ్ ఉంది. అదొక చిన్న అడ్డంకి మాత్రమే. దాన్ని అధిగమిస్తాను.'అని సూర్య చెప్పుకొచ్చాడు. సొంతగడ్డపై జరిగే ప్రపంచకప్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించడంపై స్పందిస్తూ.. తనకు చాలా బాధ్యతతో కూడుకున్నదన్నాడు. అలాగే, సొంత అభిమానుల ముందు ఆడటం సవాల్ అని కూడా ఒప్పుకున్నాడు. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌లో 4 మ్యాచ్‌లు ఆడిన సూర్య కేవలం 34 రన్సే చేయడం గమనార్హం. 21 మ్యాచ్‌ల్లో అతను 13.62 సగటుతో 218 పరుగులే చేశాడు. ఈ ఏడాది సూర్య ఒక్క హాఫ్ సెంచరీ కూడా కొట్టలేదు.

# సినిమా న్యూస్

## ఆఫర్ల కోసం భారీ ప్లాన్ వేసిన అనస్వర




మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఇండస్ట్రీకి వచ్చి హీరోయిన్‌గా పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే తమిళంలోనూ విభిన్న పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. తన టాలెంట్‌తో యూత్ క్రష్‌గా మారిపోయింది. ప్రస్తుతం 'ఛాంపియన్' సినిమా చేస్తోంది. ఈ మూవీతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం కాబోతుండటం విశేషం. ఇందులో టాలీవుడ్ హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా నటిస్తున్నాడు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్‌పై నిర్మించారు. ఇది హైదరబాద్‌లోని బైరాన్‌పల్లి సంఘటన నేపథ్యంలో 1948 నాటి కథను చెబుతుందని సమాచారం. షూటింగ్ పూర్తి చేసుకున్న 'ఛాంపియన్' క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన అనస్వర.. ఆసక్తికర కామెంట్స్ చేసింది. టాలీవుడ్ స్టార్ హీరోలను అకాశానికెత్తేసింది.

తెలుగులో తాను చూసిన మొదటి సినిమా రామాయణం ఆధారంగా వచ్చిన శ్రీరామరాజ్యం అని చెప్పింది. అయితే తన నానమ్మ ఆ చిత్రం చూస్తుంటే చూశానని.. అది తెలుగు మూవీ అని నాకప్పుడు తెలియదని పేర్కొంది. అలాగే అల్లు అర్జున్ తెలుగు హీరో అని తనకు తెలియదని.. ఆయనను మలయాళ హీరో అనుకున్నాను అని చెప్పింది. రామ్ చరణ్ 'మగధీర' సినిమా చూశాకూ తనకు తెలుగు చిత్రాలు, హీరోల గురించి తెలిసిందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. అప్పటి వరకు తాను తెలుగు సినిమాలను చూస్తున్నానని తనకే తెలియదని చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతండగా.. ఈ విషయం తెలుసుకున్న వారు టాలీవుడ్‌లో ఆఫర్ల కోసమే ఇలా పొగుడిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

అనస్వర ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని పంచుకుని ఎమోషనల్ అయింది. "చైల్డ్ ఆర్టిస్ట్‌గా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాను. నన్ను స్కూల్లో ఎవరూ పలికరించేవారు కాదు. టీచర్లే నాతో మాట్లాడొద్దని వాళ్ల తల్లిదండ్రులతో చెప్పించేవాళ్లు. క్లాసులో మార్కుల కాస్త తక్కువగా వస్తే.. మూవీస్ చేసుకో బాధపడకు అని హేళన చేసేవారు. నన్ను ఎంతగా అవమానించారో నేను ఈ స్థాయిలో నిలబడేలా చేసింది కూడా వాళ్లే. నేను 'ఛాంపియన్'లో తాళ్లపూడి చంద్రకళగా నటించాను. అచ్చమైన తెలుగు అమ్మాయిగా, హైప్ యాక్టిగ్‌గా ఉంటాను. నన్ను ఒక రౌడీలాగా చూస్తారు" అని భాషలకు అతీతంగా హీరో

## ఢిల్లీ వీధుల్లో రామ్‌చరణ్



రామ్‌చరణ్ పెద్ది సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన ఏ అప్డేట్ అయిన సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ సినిమా నుంచి మొదట విడుదలైన "చిక్కిరి చికిరి" పాట రిలీజ్ అయిన వెంటనే సూపర్ హిట్ అయింది. ఈ పాట కేవలం 24 గంటల్లోనే 46 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సంపాదించి, ఈ సంవత్సరంలో అత్యధికంగా వీక్షించిన పాటలలో ఒకటిగా చరిత్ర సృష్టించింది. తాజాగా ఈ సినిమా సెట్‌లో నుంచి పలు ఫోటోలు లీక్ అయ్యాయి. ఈ ఫోటోలలో హీరో రామ్ చరణ్ ఢిల్లీలో షూటింగ్ చేస్తున్నట్లు కనిపించారు.

తాజాగా నెట్టింట వైరల్‌గా మారిన ఫోటోలతో ప్రేక్షకులలో పెద్ది సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ప్రస్తుతం సినిమా షూటింగ్ నుంచి లీక్ అయిన రామ్ చరణ్ ఫోటోలు ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టిస్తున్నాయి. తాజాగా లీకైన ఫోటోలలో రామ్‌చరణ్ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సమీపంలో నడుస్తున్నట్లు కనిపించాడు. ఈసారి రామ్ చరణ్ వెండి తెరపై కొత్త అవతారంలో దర్శనమిస్తాడని ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెద్ది సినిమాను బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తుండగా, మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ హీరోగా, జాన్వి కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. జగపతి బాబు, శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ, పలువురు కీలక పాత్రలలో కనిపించనున్నారు.

### 'టాక్సిక్' సినిమాలో నదియాగా

## స్టార్ హీరోయిన్

పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'టాక్సిక్'. వరుస హిట్స్ సాధిస్తున్న కన్నడ స్టార్ యశ్ హీరోగా నటిస్తుండటంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై యశ్, వెంకట్ నారాయణ నిర్మిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ మూవీలో నయనతార, తారా సుతారియా, రుక్మిణి వసంత్, అక్షయ్ ఒబెరాయ్, సుదేవ్ నాయర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. అయితే ఇందులో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, టీజర్ అంచనాలను రెట్టింపు చేశాయి.

తాజాగా, మూవీ మేకర్స్ మరో అప్డేట్‌తో బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ సినిమా నుంచి కియారా అద్వానీ పాత్రను సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఆమె 'నదియా' పాత్రలో కనిపిస్తున్నట్లు తెలుపుతూ మూవీ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో కియారా పూర్తిగా ఇంటెన్స్, రాయల్ లుక్‌లో కన్పించింది. బంగారు అలంకరణలు, మిస్టీరియస్ స్టైల్, శక్తివంతమైన బాడీ లాంగ్వేజ్ ఆమె పాత్రను మరింత ఆకట్టుకునేలా చేస్తున్నాయి. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై హైప్‌ను పెంచుతోంది.

సినిమాలో నదియా పాత్ర చాలా కీలకమని సమాచారం. కథలో యశ్ పాత్రతో నదియా క్యారెక్టర్‌కు ఘాటైన కనెక్షన్ ఉండబోతుందని ఇండస్ట్రీ టాక్. కియారా ఇంతకుముందెన్నడూ చేయని డిఫరెంట్ షేడ్స్‌తో ఈ పాత్రలో కనిపించబోతుందనే ఊహాగానాలు వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ మాట్లాడుతూ "కొన్ని పాత్రల్లో నటించినప్పుడు అవి సినిమాకే పరిమితం కావు. యాక్టర్‌కు సరికొత్త గుర్తింపును తీసుకొస్తాయి. నదియా పాత్రలో కియారా చేసిన నటన డిఫరెంట్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో కనిపిస్తుంది. ఆమె పెర్ఫామెన్స్ చూసి చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను. ఈ ప్రయాణంలో నాపై, నా టీమ్‌పై నమ్మకం పెట్టుకుని, మనస్ఫూర్తిగా ఆమె సపోర్ట్ చేసిన తీరుకి ధన్యావాదాలు" అన్నారు. ఈ అప్‌డేట్‌తో కియారా ఫ్యాన్స్ కూడా భారీగా ఎగ్జైట్ అవుతున్నారు. ప్రజెంట్ ఈ పోస్టర్ ప్రేక్షకుల్లో హైప్ పెంచుతోంది. అలాగే అద్భుతంగా ఉందనే ప్రశంసలు వస్తున్నాయి. కాగా ఈ మూవీ వచ్చే ఏడాది ఉగాది కానుకగా.. మార్చి 19న థియేటర్స్‌లోకి రాబోతుంది.



Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.